ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

## ఢిల్లీలో వెంకయ్యతో ప్రధాని మోడీ భేటీ

### ఇరువురి మధ్య జాతీయ ప్రయోజనాలపై చర్చ



న్యూఢిల్లీ, జూన్ 25 (ప్రభాత ఉదయం): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడుతో సమావేశమయ్యారు. మంగళవారం ఢిల్లీలోని త్యాగరాజ్ మార్గ్‌లోని వెంకయ్య నాయుడు నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా వారిద్దరూ జాతీయ ప్రయోజనాలపై అభిప్రాయాలను పంచుకున్నారు. వీరిద్దరి భేటీపై మోడీ ట్వీట్ చేశారు. తాను వెంకయ్య నాయుడును కలిశానని, ఆయనతో దశాబ్దాలుగా పని చేసే అవకాశం లభించిందని వ్యాఖ్యానించారు. భారతదేశ పురోగతి పట్ల ఆయన వివేకం, అభిరుచిని ఎప్పుడూ ప్రశంసించానని అన్నారు. అలాగే మోడీ తన నివాసానికి వచ్చి కలిశారని, భారత ప్రధానిగా మూడోసారి బాధ్యతలు చేపట్టిన మోడీకి ఈ సందర్భంగా నా హృదయపూర్వక అభినందనలు తెలియజేశాని వెంకయ్యనాయుడు ట్వీట్ చేశారు. దేశ ప్రయోజనాలకు సంబంధించిన వివిధ అంశాలపై ఈ సందర్భంగా మా అభిప్రాయాలను పరస్పరం పంచుకున్నాము. నరేంద్ర మోడీ నాయకత్వంలో రాబోయే సంవత్సరాలలో భారత్ మరింత ప్రకాశిస్తుందని, సరి కొత్త శిఖరాలకు చేరుతుందని ఆశిస్తున్నాను అని అన్నారు.

సంపుటి: 2 | సంచిక: 76 | పేజీలు: 4 | వెల: రూ.3/- | బుధవారం 26 జూన్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

### తెలంగాణ ప్రయోజనాలే లక్ష్యంగా

# సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ టూర్





**తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి ముగ్గురు కేంద్ర మంత్రులతో సమావేశం కావడంతో పాటు తెలంగాణ నుంచి ఎంపికైన లోక్‌సభ సభ్యుల ప్రమాణ స్వీకారానికి హాజరయ్యారు**

న్యూఢిల్లీ, జూన్ 25 (ప్రభాత ఉదయం): కేంద్రంలో కాంగ్రెస్‌కు వైరి పక్షమైన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కొలువుదీరినప్పటికీ తెలంగాణ ప్రజల ప్రయోజనాలే ప్రాధాన్యంగా సమాఖ్య స్ఫూర్తిని అనుసరించి కేంద్ర మంత్రులను కలిసి సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో తొలి రోజైన సోమవారం రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిశారు. హైదరాబాద్ నగరంలో రహదారుల విస్తరణ, మౌలిక వసతుల కల్పనకు అవసరమైన రక్షణ శాఖ భూములు రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని కోరారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తొలినాళ్లలోనే రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నగరంలో ఎలివేటెడ్ కారిడార్లకు అవసరమైన రక్షణ శాఖ భూముల బదలాయించాలని కోరారు.
నాడు ముఖ్యమంత్రి చేసిన విజ్ఞప్తికి స్పందించిన రక్షణ శాఖ మంత్రి పలు ప్రాంతాల్లో భూముల బదలాయింపునకు అంగీకరించడంతో నగరంలో పలు ఎలివేటెడ్ కారిడర్లకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ప్రస్తుత పర్యటనలో మరో 2,450ఎకరాల భూముల బదలాయింపు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజ్‌నాథ్ సింగ్‌ను కోరారు. ఆ భూములు రాష్ట్ర ప్రభుత్వానికి దక్కితే నగరంలో పలు ప్రాంతాల్లో రహదారుల విస్తరణతో పాటు ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు మార్గం సుగమమవుతుంది. అనంతరం కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. రాష్ట్రంలో ప్రతి పేదవాని ఇంటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుట్టినట్లు కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణ)-పీఎంఏవై (యూ) కింద కేంద్రం ఇళ్లను మంజూరు చేస్తున్నందున, తెలంగాణకు 2.70 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. పీఎంఏవై (యూ) కింద గ్రాంటుగా తెలంగాణకు రావల్సిన రూ.784,88 కోట్ల బకాయిలు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

**మూసీ రివర్ ఫ్రంట్, మెట్రో రైలు..**

హైదరాబాద్ నగరానికి ఒకనాడు జీవనాడిగా ఉన్న మూసీ నది ప్రస్తుతం మురికి కూపంగా మారిపోయింది. మూసీ కాలుష్యంతో నగరంతో పాటు ఉమ్మడి నల్గొండ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మూసీ ప్రక్షాళనను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ రివర్ ఫ్రంట్‌కు కృతనిశ్చయంతో ఉన్నారు. ఇప్పటికే లండన్‌లో థేమ్స్ నది రివర్ ఫ్రంట్‌ను పరిశీలించారు. మూసీని ప్రక్షాళన చేయడంతో పాటు నది ఒడ్డున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి స్థానికులకు ప్రయోజనం చేకూర్చేలా తీర్చిదిద్దుతామని, ఇందుకు సహకరించాలని కోరారు. నగరంలో మెట్రో రైలు విస్తరణకు సహకరించాలని కేంద్ర మంత్రిని కోరారు. పాతబస్తీ మీదుగా మెట్రో రైలు విస్తరణకు సంబంధించిన అంశాలపై కేంద్ర మంత్రితో ఆయన చర్చించారు. ఈవిషయంలో తమకు చేయూతనివ్వాలని కోరారు.

**వరంగల్, కరీంనగర్ సమస్యలపైనా..**

హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలో ఇతర నగరాలైన వరంగల్, కరీంనగర్ సమస్యలపైనా కేంద్ర మంత్రి ఖట్టర్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించారు. స్మార్ట్ సిటీ మిషన్ కింద వరంగల్, కరీంనగర్ పట్టణాల్లో చేపట్టిన పనులు పూర్తికాలేదని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆ పనులు పూర్తయ్యే వరకు స్మార్ట్ సిటీ మిషన్ కాలపరిమితిని పొడిగించాలని కేంద్ర మంత్రిని కోరారు.

**ఎన్‌హెచ్‌ఎం బకాయిలు రాబట్టేందుకు కృషి**

తెలంగాణలో ప్రజారోగ్య రంగంపై తమ ప్రభుత్వం పెడుతున్న ప్రత్యేక శ్రద్ధను కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి

..మిగతా 2లో



### రైతు భరోసాపై తెలంగాణ ప్రభుత్వం

# కీలక నిర్ణయం

### ప్రజాభిప్రాయ సేకరణతో ముందుకు వెళతాం: భట్టి

హైదరాబాద్, జూన్ 25 (ప్రభాత ఉదయం): రైతు భరోసాపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత, జౌళి శాఖల అధికారులతో మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యవసాయ మార్కెటింగ్ చేనేత జౌళి శాఖల అధికారులతో వార్షిక బడ్జెట్ ప్రతిపాదనలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రఘునందన్ రావు తదితరులు హాజరయ్యారు. వార్షిక బడ్జెట్ ప్రతిపాదనలపై మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు చర్చించారు. అనంతరం మీడియాతో ఈ సమీక్షలో చర్చించిన విషయాలను మీడియాకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. ప్రజాభిప్రాయ సేకరణ చేద్దామని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో నిలిపివేసిన వ్యవసాయ పథకాలు ఏంటి.. అందుకు గల కారణాలను వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పంటల భీమాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాలు. రాబోయే సీజన్‌కు పంటల భీమాకు సంబంధించి పిలవాల్సిన టెండర్లపై చర్చించారు. రాష్ట్రంలో ఉమ్మడి జిల్లాల్లో ఉన్న వ్యవసాయ కళాశాలలు, ఇప్పటికీ కళాశాలలు లేని జిల్లాల వివరాలను డిప్యూటీ సీఎం సమావేశంలో తీసుకున్నారు.

## విద్యుత్ కొనుగోళ్లపై మరింత సమాచారం ఇవ్వండి

### కెసిఆర్‌కు మరో లేఖ రాసిన నరసింహారెడ్డి కమిషన్

2



## జీవన్‌రెడ్డికి కాంగ్రెస్ అధినాయకత్వం బుజ్జగింపు

### ఫోన్ చేసి మాట్లాడిన పార్టీ జనరల్ సెక్రటరీ కెసి వేణుగోపాల్
### మంత్రి పదవి ఇస్తామని ఆఫర్ ఇచ్చినట్లుగా ప్రచారం
### జీవన్ ఇంటికి వెళ్లి చర్చించిన భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు
### రాజీనామా అంశాన్ని ఉపసంహరించుకున్న జీవన్‌రెడ్డి

హైదరాబాద్, జూన్ 25 (ప్రభాత ఉదయం): కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తన రాజీనామాపై వెనక్కి తగ్గినట్లు సమాచారం. జీవన్ రెడ్డితో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రి శ్రీధర్ బాబు జీవన్‌రెడ్డి నివాసంలో ఏకాంత చర్చలు జరిపారు. సీఎం హైదరాబాద్‌కు వచ్చి మాట్లాడిన తర్వాత మీరు ఏం నిర్ణయం తీసుకున్నా అది మీ ఇష్టం. అప్పటి దాకా మా మాట వినాలని శ్రీధర్ బాబు, భట్టి కోరారు. అనంతరం పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్‌తో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫోన్‌లో మాట్లాడించారు. కేసీతో ఫోన్లో మాట్లాడిన తర్వాత జీవన్ రెడ్డి తన రాజీనామా విషయంలో వెనక్కి తగ్గారు. అయితే జీవన్ రెడ్డికి కేసీ వేణుగోపాల్ మంత్రి పదవి ఆఫర్ చేసిట్లు తెలిసింది. అందుకే ఆయన రాజీనామా విషయంలో వెనక్కి తగ్గారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. కాగా,

..మిగతా 2లో

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

### మూడు బాక్సుల్లో ఆధారాలు కోర్టుకు సమర్పణ



హైదరాబాద్, జూన్ 25 (ప్రభాత ఉదయం): తెలుగు రాష్ట్రాల్లో పెనుసంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు తుది దశకు చేరుకుంది. ఇప్పటికే పలు సంచలన విషయాలు ఈ కేసులో బయటకిరాగా.. తాజాగా కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి ఎవిడెన్స్ మెటీరియల్ మొత్తాన్ని పోలీసు ఉన్నతాధికారులు కోర్టుకు సమర్పించారు. మూడు బాక్సులలో న్యాయస్థానంలో ఆధారాలు సమర్పించడం జరిగింది. ఇందులో హార్డ్ డిస్కులు, సిడీ, పెన్ డ్రైవ్‌లను పోలీసు కోర్టు ముందు ఉంచారు. ÷నైల్‌గా అన్నిటినీ జత పరుస్తూ పోలీసులు మూడోసారి ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కాగా.. ఈ ఆధారాలను నిందితులకు తెలీకుండా రహస్యంగా ఉంచాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోరారు. అనంతరం మాజీ అడిషనల్ ఎస్పీల బెయిల్ పిటిషన్ ల పై విచారణ వాయిదా పడింది. ఇదిలా ఉంటే.. బుధవారం నాడు తిరుపతన్న, భుజంగ రావ్ బెయిల్ పిటిషన్‌లపై న్యాయస్థానంలో విచారణ జరగబోంది.




## విద్యుత్ విచారణ కమిషన్ రద్దు చేయండి

### జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌కు చట్టబద్ధత లేదు
### ఏకపక్షంగా వ్యవహరిస్తోందని
### హైకోర్టులో కెసిఆర్ పిటిషన్
### రైల్‌రోకో కేసులో విచారణపై స్టే విధించిన కోర్టు

2

# ఎన్‌డిఏకు షాక్ ఇచ్చిన ఇండియా కూటమి



### స్పీకర్ పదవికి పోటీని పెట్టిన కాంగ్రెస్
### ఓంబిర్లాకు పోటీగా కొడికున్నల్ సురేశ్ నామినేషన్
### నేడు స్పీకర్ ఎన్నికకు ఓటింగ్

న్యూఢిల్లీ, జూన్ 25 (ప్రభాత ఉదయం): దేశ చరిత్రలో తొలిసారి స్పీకర్ ఎన్నికకు పోటీ జరుగుతోంది. అధికార ఎన్‌డిఎ ఏకపక్ష నిర్ణయానికి వ్యతిరేకంగా ఇండియా కూటమి సై అంటోంది. లోక్‌సభ స్పీకర్ పదవికి ఎన్డీయే అభ్యర్థిగా ఓం బిర్లా ఏకగ్రీవం అవుతారని భావించిన బీజేపీ, ఎన్డీయే కూటమికి విపక్ష కాంగ్రెస్ భారీ షాక్ ఇచ్చింది. సంఖ్యా బలం తక్కువున్నా.. కాంగ్రెస్ పార్టీ స్పీకర్ పదవికి అభ్యర్థిని నిలిపింది. ఈ మేరకు కేరళ నుంచి 8సార్లు ఎంపీగా గెలుపొందిన కొడికున్నిల్ సురేష్‌ను ఇండియా కూటమి నుంచి స్పీకర్ అభ్యర్థిగా ప్రకటిస్తూ కాంగ్రెస్ నిర్ణయించింది. ఆయన మంగళవారం తన నామినేషన్ దాఖలు

..మిగతా 2లో

## తెలంగాణ ప్రయోజనాలే లక్ష్యంగా

# సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ టూర్





**మొదటి పేజీ తరువాయి...**

జె.పి.నడ్డాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనలో రెండో రోజైన మంగళవారం కేంద్ర మంత్రి నడ్డాతో భేటీ అయ్యారు. జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) కింద తెలంగాణకు రావల్సిన బకాయిలు రూ.693.13 కోట్లు వెంటనే విడుదల చేయాలని కేంద్ర మంత్రికి విజప్తి చేశారు. రాష్ట్రంలో ఆరోగ్య సేవలకు అంతరాయం కలగకుండా కేంద్రం వాటా నిధులను రాష్ట్ర ప్రభుత్వమే విడుదల చేసిందని, ఆ మొత్తాన్ని వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

**లోక్‌సభలో..**

లోక్‌సభలో మంగళవారం జరిగిన ఎంపీల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఎన్నికల్లో ఏ పార్టీ నుంచి గెలుపొందినా, రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా లోక్‌సభలో పోరాడాలని ఎంపీలకు సూచించారు. ప్రమాణ స్వీకారం చేసిన ఎంపీలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయ వైరుధ్యాలు వేరు, రాష్ట్ర ప్రయోజనాలు వేరు అనే గుర్తించి ముందుకు సాగాలని, రాష్ట్ర ప్రయోజనాల సాధనకు పార్లమెంట్‌ను వేదికగా చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంపీలకు సూచించారు.



## విద్యుత్ కొనుగోళ్లపై మరింత సమాచారం ఇవ్వండి

హైదరాబాద్, జూన్ 25 (ప్రభాత ఉదయం): విద్యుత్ కొనుగోళ్లపై విచారణ చేస్తున్న జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు మరో లేఖ రాసింది. విద్యుత్ కొనుగోళ్ల అంశంపై మరింత సమాచారం ఇవ్వాలని ఈ నెల 19న లేఖ పంపించింది. యాదాద్రి, భద్రాద్రి విద్యుత్ ప్లాంట్ల నిర్మాణంపై మరిన్ని వివరాలు తెలియజేయాలని అందులో పేర్కొంది. ఛత్తీస్‌గఢ్ నుంచి కొన్న విద్యుత్ గురించి మరింత సమాచారం కోరింది. ఇటీవల కమిషన్ ఎదుట పలువురు లేవనెత్తిన సందేహాలను లేఖలో ప్రస్తావించింది. వాటిపై ఈ నెల 27 లోపు సమాధానమివ్వాలని కమిషన్ సూచించింది. అయితే మరోవైపు కమిషన్‌నే రద్దు చేయాలని కెసిఆర్ హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.



### ఎన్‌డిఎకు షాక్ ఇచ్చిన

## ఇండియా కూటమి

**మొదటి పేజీ తరువాయి...**

చేశారు. డిప్యూటీ స్పీకర్ పదవిని విపక్షానికి అప్పగించాలన్న సంప్రదాయాన్ని బీజేపీ తుంగలో తొక్కుతోందని రాహుల్ ఆరోపించారు. ఇకపోతే సీనియార్టీ ప్రకారం సురేశ్ ప్రోటెం స్పీకర్ కావాల్సి ఉన్నా, అధికార ఎన్‌డిఎ కూటమి ఒడిషాకు చెందిన మరో సీనియర్ భర్తృహరిని ఎంపిక చేసింది. ఈ నిర్ణయంపై ఇండియా కూటమి ఆగ్రహంతో ఉంది. ఈ క్రమంలో కనీసం డప్యూటి స్పీకర్ పదవి ఇవ్వాలని కాంగ్రెస్ కోరుతోంది. డిప్యూటి పదవిని తమకే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. అయితే సయోధ్య కుదరకపోవడంతో దేశ చరిత్రలో తొలిసారిగా లోక్‌సభ స్పీకర్ పదవికి ఎన్నిక జరగనుంది. ఇప్పటికి వరకు జరిగిన లోక్‌సభ స్పీకర్ పదవులన్నీ ఏకగ్రీవం అయ్యాయి. కాగా 75 ఏళ్ళ దేశ చరిత్రలో లోక్‌సభ స్పీకర్ పదవికి ఎన్నిక జరగడం ఇదే తొలిసారి కానుంది. తొలుత స్పీకర్ ఎన్నికను ఏకగ్రీవం అవుతుందని భావించారు. కానీ స్పీకర్ ఎన్నికకు కాంగ్రెస్ పార్టీ మెలిక పెట్టింది. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఇండియా కూటమి సభ్యులతో జరిపిన చర్చల్లో.. డిప్యూటీ స్పీకర్ పదవిని విపక్షాలకు ఇస్తే స్పీకర్‌కి మద్దతు తెలుపుతామని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. దీంతో డిప్యూటీ స్పీకర్ పదవి ఇచ్చేందుకు ఎన్డీయే కూటమి దాదాపు అంగీకరించినట్లు వార్తలు వచ్చాయి. కానీ, కాంగ్రెస్ అనూహ్యంగా అభ్యర్థిని పోటీలో నిలిపింది. దీంతో స్పీకర్ పదవికి తొలిసారి పోటీ జరుగబోతున్నది. తొలిసారి ప్రతపక్ష అభ్యర్థిగా కొండికునాల్ సురేశ్ పోటీపడుతున్నారు. కాగా ఎన్ డిఎ అభ్యర్థిగా ఓమ్ బిర్లా పోటీపడుతున్నారు. నామినేషన్ల పక్రియ మధ్యాహ్నం 12.00 గంటలకు ముగిసింది. ప్రతిపక్ష ఇండియా బ్లాక్ తో మోడీ నేతృత్వంలోని ఎన్ డిఎ ప్రభుత్వం డిప్యూటీ స్పీకర్ విషయంలో ఓ అంగీకారానికి రాలేకపోయింది. దాంతో స్పీకర్ పదవికి పోటీ నెలకొంది. 18వ లోక్ సభ తొలి రోజు సమావేశంలో ప్రధాని నరేంద్ర మోడీ సహా 262 మంది కొత్తగా ఎన్నికయిన ఎంపీలు ప్రమాణస్వీకారం చేశారు. కాగా మిగతా 281 మంది కొత్త ఎంపీలు మంగళవారం ప్రమాణ స్వీకారం చేసారు. వారిలో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ, సమాజ్ వాదీ పార్టీ నాయకుడు అఖిలేశ్ యాదవ్ ఉన్నారు.స్పీకర్ ఎన్నిక బుధవారం జరుగనున్నది. ఇదిలావుండగా ఇండియా బ్లాక్ కు చెందిన ఎంపీలు పార్లమెంటు లోపల, వెలుపల 'ప్రజాస్వామ్యాన్ని కాపాడండి' అన్న నినాదాలతో, రాజ్యాంగం ప్రతులను పట్టుకుని నిరసన తెలిపారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జూన్ 27 న ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఆ తర్వాత రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే పక్రియ కొనసాగనున్నది. వచ్చే వారం ఉభయ సభలలో ప్రధాని మోడీ చర్చలపై సమాధానాలు ఇవ్వనున్నారు.



## రైతు సంక్షేమం లక్ష్యంగా కెసిఆర్ రైతుబంధు

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, జూన్ 25 (ప్రభాత ఉదయం):రైతు సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ విప్లవాత్మక పథకాలు అమలు చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. దేశంలోనే తొలిసారి కేసీఆర్ హయాంలో రైతు బంధు అమలు చేశామన్నారు. ఫార్మర్ ఫస్ట్ అనేది కేవలం నినాదం కాదని, దీనికి కొన్ని విప్లవాత్మక విధానాలు మద్దతుగా నిలిచాయని చెప్పారు. అది కేసీఆర్ ప్రభుత్వం సాధించిన గొప్ప విజయం అని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో రైతు మరణాలు తగ్గడంపై అరవింద్ వారియర్ అనే నెటిజన్ చేసిన ట్వీట్‌కు కేటీఆర్ స్పందించారు. తాము తీసుకొచ్చిన పథకాల గురించి వెల్లడించారు. 70 లక్షల మంది రైతులకు రూ.73 వేల కోట్లు ఖాతాల్లో వేశామన్నారు. ప్రతి రైతుకు రైతు బీమా పేరుతో రూ.5 లక్షల జీవిత బీమా కల్పించామని తెలిపారు. రూ.25 వేల కోట్లతో రుణమాఫీ అమలు చేశామని వెల్లడించారు. 24 గంటల ఉచిత విద్యుత్ అందించామన్నారు. మిషన్ కాకతీయలో భాగంగా వేల చెరువులను పునరుద్ధరించామని పేర్కొన్నారు. కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, సీతారామ వంటి భారీ ప్రాజెక్టులను నిర్మించామని చెప్పారు.



## జీవన్‌రెడ్డికి కాంగ్రెస్ అధినాయకత్వం బుజ్జగింపు

**మొదటి పేజీ తరువాయి...**

జగిత్యాల బిఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడంపై జీవన్ రెడ్డి ఆగ్రహంగా ఉన్నారు. ఆయన చేరికపై పార్టీ అధిష్ఠానం కనీసం తనకు సమాచారం ఇవ్వకపోవడంతో అసనం వ్యక్తంచేశబూరు. ఈ నేపథ్యంలో తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తానని స్పష్టం చేశారు. 2014లో జీవన్‌రెడ్డి చేతిలో ఓడిపోయిన సంజయ్.. ఆ తర్వాత జరిగిన 2018, 2023 ఎన్నికల్లో ఆయనపై విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడంపై అలకబూని.. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తానంటూ ప్రకటన చేసిన ఎమ్మెల్సీ టీ.జీవన్‌రెడ్డిని బుజ్జగించేందుకు ఏఐసీసీ ఏకంగా మంత్రి పదవి ఇస్తామంటూ ఆఫర్ ఇచ్చింది. ఈ మేరకు కాంగ్రెస్ హైకమాండ్ నుంచి జీవన్ రెడ్డికి ఆఫర్ వచ్చినట్టు తెలుస్తోంది. ఈ విషయంపై స్వయంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు ఇద్దరూ జీవన్ రెడ్డి నివాసానికి వెళ్లి చర్చలు జరిపారని సమాచారం. మ్మెల్సీ పదవికి జీవన్ రెడ్డి రాజీనామా చేయకుండా ఇరువురు నేతలు మంతనాలు కొనసాగించారు. ఇందులో భాగంగానే పార్టీ మంత్రి పదవిని ఆఫర్ చేస్తోంది. ఈ మేరకు ఏఐసీసీ కూడా సుముఖంగా ఉంది. కాగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని బుజ్జగించేందుకు పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి దీపాదాస్ మున్షీ కూడా రంగంలోకి దిగారు. ఫోన్ చేసి మాట్లాడారు. రాజీనామా నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరినట్లు తెలుస్తోంది. హైదరాబాద్ వచ్చాక అన్ని విషయాలు మాట్లాడుతామని మున్షీ హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది. మరోవైపు అందుబాటులో ఉన్న పార్టీ సీనియర్లు రాజీనామా ఆలోచనను విరమించుకోవాలని జీవన్ రెడ్డిని కోరుతున్నారు. కాగా బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన డాక్టర్ సంజయ్‌కుమార్‌ను కాంగ్రెస్‌లో చేర్చు కోవడంపై జీవన్‌రెడ్డి కినుక వహించిన విషయం తెలిసిందే. తీవ్ర అసంతృప్తికి గురైన ఆయన రాజీనామాకు సిద్ధమయ్యారు. నాలుగు దశాబ్దాలుగా క్రియాశీల రాజకీయాల్లో ఉన్న తనను మాటమాత్రంగానైనా సంప్రదించకుండా తన సొంత నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేను పార్టీలో చేర్చుకోవడాన్ని ఆయన ఆక్షేపించారు. ఇది తనను అగౌరవపరిచినట్లేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. జగిత్యాల కాంగ్రెస్ నాయకులే కాకుండా ఇతర జిల్లాలకు చెందిన వందలాది కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు సైతం సోమవారం ఉదయమే జీవన్‌రెడ్డి నివాసానికి చేరుకున్నారు. రాత్రి వరకూ అక్కడే ఉండి జీవన్‌రెడ్డి ఆవేదనలో పాలుపంచుకున్నారు.

## కాంగ్రెస్ గూటికి గూడెం మహిపాల్ రెడ్డి

### సిఎం రేవంత్ వెంట ఢిల్లీకి చేరుకున్న ఎమ్మెల్యే

హైదరాబాద్, జూన్ 25 (ప్రభాత ఉదయం): బీఆర్ఎస్ కు వరుసగా షాకులమీద షాకులు తగులుతున్నాయి. ఇటీవలే బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్ లో చేరగా.. లేటెస్ట్ గా పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ చేరేందుకు సిద్ధమయ్యారు. సీఎం రేవంత్ వెంట ఢిల్లీ వెళ్లిన మహిపాల్ రెడ్డి ఏఐసీసీ పెద్దల సమక్షంలో కాంగ్రెస్ లో చేరనున్నారు. ఎన్నికల ముందు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్ రావు కాంగ్రెస్ కండువా కప్పుకోగా.. ఎన్నికల ఫలితాల తర్వాత పోచారం, సంజయ్ కుమార్ పార్టీలో చేరారు. గూడెం మహిపాల్ కాంగ్రెస్ లో చేరితే బీఆర్ఎస్ ను వీడిన ఎమ్మెల్యేల సంఖ్య 6 కు చేరుతుంది. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, ఆయన సోదరుడు మధుసూదన్‌రెడ్డి ఇండ్లు, ఆఫీసుల్లో ఇటీవల ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అధికారులు దాడులుచేశారు. అక్రమ మైనింగ్‌తో రూ.300 కోట్లు కూడబెట్టారని గుర్తించినట్టు తెలిపారు. ప్రభుత్వానికి రాయల్టీ రూపంలో చెల్లించాల్సిన మరో రూ. 39.08 కోట్లు ఎగవేసినట్టు వెల్లడించారు.



## విద్యుత్ విచారణ కమిషన్ రద్దు చేయండి

### జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌కు చట్టబద్ధత లేదు
### ఏకపక్షంగా వ్యవహరిస్తోందని హైకోర్టులో కెసిఆర్ పిటిషన్
### రైల్‌రోకో కేసులో విచారణపై స్టే విధించిన కోర్టు

హైదరాబాద్, జూన్ 25 (ప్రభాత ఉదయం): తెలంగాణలో విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, కొత్త థర్మల్ పవర్ ప్లాంట్ల నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం వేసిన జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌ను రద్దు చేయాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఆ కమిషన్‌ను రద్దు చేయాలని రిట్ పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ ఏర్పాటు సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా ఉందని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. నిబంధనల మేరకే విద్యుత్ కొనుగోలు జరిగిందని పునరుద్ఘటించారు. జస్టిస్ నరసింహారెడ్డి ప్రెస్‌మీట్లు పెట్టి మరీ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ కేసులో కమిషన్, జస్టిస్ నరసింహారెడ్డి, ఎనర్జీ విభాగాలను ప్రతివాదులుగా ఉన్నారు. తెలంగాణలో గత పదేండ్ల కాలంలో జరిగిన విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలు, కొత్త థర్మల్ విద్యుత్తు కేంద్రాల నిర్మాణంపై విచారణ జరిపేందుకు గత మార్చి 14న రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఏకసభ్య విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. కమిషన్ ఆఫ్ ఎంక్వైరీస్ యాక్ట్- 1952 కింద ఏర్పాటైన ఈ కమిషన్ ఇప్పటికే విచారణను ప్రారంభించి,తెలంగాణ విద్యుత్తు సంస్థలకు చెందిన దాదాపు 25 మంది అధికారులను, మాజీ అధికారులను విచారించింది. దీంతో పాటు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కూడా ఈ నెల 15వ తేదీలోపు వివరణ ఇవ్వాలని కోరుతూ నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో కేసీఆర్ 12 పేజీల సుదీర్ఘ లేఖను ఈ నెల 15వ తేదీన కమిషన్‌కు పంపించారు. తెలంగాణలో విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలు, కొత్త థర్మల్ పవర్ ప్లాంట్ల నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం వేసిన విచారణ కమిషన్ చెల్లదని కేసీఆర్ ఆ లేఖలో స్పష్టంచేశారు. ఎంక్వైరీ కమిషన్ బాధ్యతలు స్వీకరించిన హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నర్సింహారెడ్డికి ఈ అంశాలపై విచారణ జరిపే అర్హత లేదని తేల్చిచెప్పారు. విచారణ కమిషన్ బాధ్యతల నుంచి వెంటనే స్వచ్ఛందంగా వైదొలగాలని జస్టిస్ నర్సింహారెడ్డికి కేసీఆర్ విజ్ఞప్తిచేశారు. మిషన్ టర్మ్స్ అంధ్ రిఫరెన్సెస్‌లో ప్రభుత్వం పేర్కొన్న అంశాలకు, జస్టిస్ నర్సింహారెడ్డి విలేకరుల సమావేశంలో చేసిన వ్యాఖ్యలకు కేసీఆర్ ఆ లేఖలో సూటిగా, దీటుగా బదులిచ్చారు. 'న్యాయ ప్రాధికార సంస్థలైన ఈఆర్సీలు వెలువరించిన తీర్పులపై ఎంక్వైరీ కమిషన్ ఏర్పాటు చట్ట విరుద్ధమని, హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించిన మీరు ప్రభుత్వానికి సూచించకుండా, విచారణ కమిషన్ బాధ్యతలు స్వీకరించడం విచారకరం. చట్టవిరుద్ధంగా విచారణ ప్రారంభించడమే కాకుండా, అనేక విషయాలను సమగ్రంగా పరిశీలించకుండానే సమావేశం నిర్వహించి, పలు అంశాలపై అసంబద్ధమైన వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం. చివరికి న్యాయ ప్రాధికార సంస్థలైన ఈఆర్సీల అధికార పరిధి గురించి చట్టంలో ఏముందో కూడా గమనించకుండా మీరు మాట్లాడారు' అని కేసీఆర్ తీవ్రంగా ఆక్షేపించారు. ఇదిలావుంటే భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు హైకోర్టులో ఊరట లభించింది. రైలు రోకో కేసులో.. తదుపరి ఉత్తర్వుల వచ్చే వరకూ విచారణపై కోర్టు స్టే విధించింది. విచారణను వచ్చే నెల 23కు వాయిదా వేసి.. ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. 2011లో రైలురోకోకు కేసీఆర్ పిలుపునివ్వడంతో కేసు నమోదైంది. ప్రజాప్రతినిధుల కోర్టులో తనపై ఉన్న కేసు కొట్టివేయాలని కేసీఆర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రోకో కార్యక్రమంలో తాను ఎక్కడా లేనని పిటిషన్ వేశారు.

## జిల్లాలో ప్రైవేటు ఆసుపత్రులలో వైద్య సేవలు నిలిపివేత



మీడియాతో మాట్లాడుతున్న వైద్యులు




హాస్పిటల్ పై దాడికి నిరసనగా నిరసన వ్యక్తం చేస్తున్న వైద్యులు

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 25(ప్రభాత ఉదయం)జిల్లా కేంద్రంలో ప్రైవేటు ఆసుపత్రులపై దాడులకు నిరసనగా మూడు రోజుల పాటు అన్ని రకాల వైద్య సేవలు నిలిపివేస్తున్నట్లు జిల్లా వైద్యుల అసోసియేషన్ డాక్టర్లు పేర్కొన్నారు. బుధవారం గద్వాల పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైద్యులు మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో గల అనంత మల్టిస్పెషాలిటి ఆసుపత్రికి కాన్పు కోసం వచ్చిన గర్భిణి మృతి పై ఆసుపత్రి వైద్యుల ఎలాంటి తప్పిదం లేదన్నారు. అకారణంగా ఆసుపత్రి పై దాడి చేయడం బాధకరం. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నిరసనగా మూడు రోజుల పాటు ప్రైవేటు ఆసుపత్రులలో వైద్యులు సేవలు నిలిపివేస్తున్నట్లు వెల్లడించారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలలతో

# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ భేటీ

రాజేంద్రనగర్,జూన్ 25(ప్రభాత ఉదయం):సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో మంగళవారం మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు తో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టి. హరీశ్‌రావు, టి. ప్రకాశ్‌గౌడ్, వేముల ప్రశాంత్‌రెడ్డి, కేపీ వివేకానందగౌడ్, మాగంటి గోపీనాథ్, ముఠా గోపాల్, మాధవరం కృష్ణారావు, అరికెపూడి గాంధీ, ఎమ్మెల్సీలు శేరి సుభాశ్ రెడ్డి, దండె విఠల్, మాజీ ఎమ్మెల్యేలు జోగు రామన్న, నాయకులు క్యామ మల్లేశ్, రావుల శ్రీధర్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి భోజనం చేశారు. బీఆర్ఎస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై చర్చించారు. ఎవరూ తొందరపడొద్దని సూచించారు. ఇలాంటి పరిణామాలు ఆనాటి వైఎస్ హయాంలోనూ జరిగాయని. అయినా మనం భయపడలేదని గుర్తు చేశారు. మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి పార్టీ మారడాన్ని పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని వారికి సూచించారు. కొందరు ఎమ్మెల్యేలు పార్టీ మారినంత మాత్రాన బీఆర్ఎస్‌కు వచ్చే నష్టం ఏమీ లేదని స్పష్టం చేశారు. రేపట్నుంచి వరుసగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో భేటీలు ఉంటాయని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి విఫలమయ్యారని ఆరోపించారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా దెబ్బతిన్నదని అన్నారు. భవిష్యత్తులో మనకు మంచి రోజులు వస్తాయని తెలిపారు.


మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలిసిన ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు

## జులై 1న రాజేంద్రనగర్ శ్రీ మాత పోచమ్మ దేవాలయ పునర్నిర్మాణ 17వ వార్శి కోత్సవము

బుద్వేల్, జూన్25(ప్రభాత ఉదయం): జులై 1వ తేదీ సోమవారం జ్యేష్ఠమాసం దశమి రోజున రాజేంద్రనగర్ శ్రీ మాతా పోచమ్మ ఆలయ పునర్నిర్మాణ 17వ వార్శి కొత్సవం నిర్వహించనున్నారు. రాజేంద్రనగర్ పుర ప్రజలు, నవ జ్యోతి యూత్ క్లబ్ సభ్యులు, ట్రేడర్స్ అసోసియేషన్ సభ్యులు, బస్తీ ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమమును జయప్రదం చేయాలని కోరారు.

**కార్యక్రమాలు :**

ఉదయం 7:30 గంటలకు అభిషేకాలు, ఉదయం 10:00 గంటలకు కుంకుమార్చన, సహస్రనామ పారాయణము, మధ్యానం 1:00 గంటలకు అన్నదాన కార్యక్రమము ఉంటుందని దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు.


రాజేంద్రనగర్‌లో కొలువుదీరిన పోచమ్మ తల్లి



## కేసీఆర్‌తో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు భేటీ

రాజేంద్రనగర్,జూన్ 25(ప్రభాత ఉదయం) సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్‌తో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు,టి. ప్రకాశ్‌గౌడ్, వేముల ప్రశాంత్‌రెడ్డి,కేపీ వివేకానందగౌడ్, మాగంటి గోపీనాథ్,ముఠా గోపాల్, మాధవరం కృష్ణారావు,అరికెపూడి గాంధీ, ఎమ్మెల్సీలు శేరి సుభాశ్ రెడ్డి,దండె విఠల్,మాజీ ఎమ్మెల్యేలు జోగు రామన్న, నాయకులు క్యామ మల్లేశ్,రావుల శ్రీధర్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కెసిఆర్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి భోజనం చేశారు.బీఆర్ఎస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై చర్చించారు.ఎవరూ తొందర పడొద్దని సూచించారు. ఇలాంటి పరిణామాలు ఆనాటి వైఎస్ హయాంలోనే జరిగాయని.అయినా మనం భయపడలేదని కేసీఆర్ గుర్తు చేశారు.మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి పార్టీ మారడాన్ని పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని వారికి సూచించారు.కొందరు ఎమ్మెల్యేలు పార్టీ మారినంత మాత్రాన బీఆర్ఎస్‌కు వచ్చే నష్టం ఏమీ లేదని స్పష్టం చేశారు.రేపట్నుంచి వరుసగా ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలతో భేటీలు ఉంటాయని స్పష్టం చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి విఫలమయ్యారని ఆరోపించారు.రాష్ట్రంలో లాఅండ్ ఆర్డర్ పూర్తిగా దెబ్బతిన్నదని అన్నారు.భవిష్యత్తులో మనకు మంచి రోజులు వస్తాయని తెలిపారు.


రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందచేస్తున్న పంతంగి ప్రణయ్ గౌడ్, లక్ష్మీకాంత్ చారిలు

# విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**కార్పొరేట్ విద్యా సంస్థల్లో అధిక ఫీజులను నియంత్రించాలని..**
**షాద్ నగర్ వేద పాఠశాలలో**
**మృతి చెందిన విద్యార్థి ఘటనపై స్పందించాలి..**
**రంగారెడ్డి డీఈవో కు వినతి పత్రం అందజేసిన**
**పంతంగి ప్రణయ్ గౌడ్,లక్ష్మీకాంత్ చారిలు**

రాజేంద్రనగర్,జూన్ 25(ప్రభాత ఉదయం): కార్పొరేట్ విద్యా సంస్థల్లో అధిక ఫీజులను నియంత్రించాలని టిఎల్ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పంతంగి ప్రణయ్ గౌడ్ మంగళవారం రంగారెడ్డి జిల్లా డీఈవో కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీకాంత్ చారి ఆధ్వర్యంలో డీఈవో ను కలిశారు. ఈ సందర్భంగా పంతంగి ప్రణయ్ గౌడ్,లక్ష్మీకాంత్ చారిలు మాట్లాడుతూ...షాద్ నగర్ వేద పాఠశాలలో విద్యుత్ స్తంభం తగిలి మృతి చెందిన విద్యార్థి సంఘటనపై వెంటనే యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు చెందిన పాఠశాలలు,కళాశాలల్లో లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారని,ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే,పలు ప్రాంతాల్లో ఫిట్‌నెస్ లేని బస్సులు రోడ్లపై తిరుగుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయని అన్నారు.ప్రయివేట్ పాఠశాల్లో పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్,యూనిఫాంలు అధిక ధరలకు అమ్ముతున్నారని విన్నవించారు. సానుకూలంగా స్పందించిన డీఈవో తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.త్వరలోనే ఎంఈవోతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీ,సందీప్ కుమార్,నిఖిల్,స్రవంతి,తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లో భారీగా బంగారం పట్టివేత

శంషాబాద్,జూన్ 25(ప్రభాత ఉదయం) శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లో కస్టమ్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు.తనిఖీల్లో భాగంగాం అక్రమంగా తరలిస్తున్న బంగారం భారీగా పట్టుబడింది.. .వివరాల్లోకి వెళ్తే...మంగళవారం శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లో కస్టమ్స్ అధికారులు తనిఖీలు చేపట్టారు.అబుదాబి నుంచిహైదరాబాద్-శంషాబాద్ ఎయిర్ పోర్టుకు వచ్చిన ప్రయాణికుడి వద్ద 806 గ్రాముల అక్రమ బంగారాన్ని గుర్తించారు.నిందితుడు బంగారాన్ని పౌడర్‌గా తయారు చేసి దానిని ఉండలుగా మార్చి ప్రైవేట్ పార్ట్‌లో అమర్చి తీసుకువచ్చాడు.నిందితుని అదుపులోకి తీసుకున్న కస్టమ్స్ అధికారులు బంగారాన్ని స్వాధీనం చేసుకుని విచారణ చేపట్టారు.పట్టుబడ్డ బంగారం విలువ బహిరంగ మార్కెట్లో దాదాపు 58.8 లక్షల వరకు ఉంటుందని అంచనా వేశారు.బంగారాన్ని అధికారులు సీజ్ చేశారు.నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# విద్యార్థుల అభివృద్ధి కోసం కృషి






**జి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ గరుగు రాజు ముదిరాజ్, చిలుకూరు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు క్రీడా సామాగ్రిలు పంపిణీ**

మొయినాబాద్ జూన్ 25 (ప్రభాత ఉదయం): మండల పరిధిలోని చిలుకూరు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడమే లక్ష్యంగా జి ఆర్ ఫౌండేషన్ ద్వారా కృషి చేస్తున్నామని ఆ ఫౌండేషన్ చైర్మన్ గరుగు రాజు ముదిరాజ్ అన్నారు మంగళవారం మండల పరిధిలోని చిలుకూరు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు జి ఆర్ ఫౌండేషన్ ద్వారా వారికి కావలసిన క్రీడా సామాగ్రి తో పాటు షూలు పంపిణీ చేశారు ఆయన మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నామని ఆయన అన్నారు జి ఆర్ ఫౌండేషన్ పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎల్లవేళలా సహకారం అందిస్తుందని తెలిపారు ముఖ్యంగా పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకుంటారని ఆర్థికంగా వెనుకబడి ఉండటంతో కావలసిన వసతులు లేక వెనకడుగు వేస్తున్నారని అలాంటి వారి కోసమే జి ఆర్ ఫౌండేషన్ ముందుంటుందని ఆయన తెలిపారు. పాఠశాలలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తెస్తే సహకరిస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలు, ఉ పాధ్యాయులు, విద్యార్థులు అధ్యాపకులు గ్రామస్తులు పాల్గొన్నారు.


బాబుల్ రెడ్డి నగర్ వడ్డెర బస్తీలో ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

# బస్తీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

### కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్,జూన్ 25(ప్రభాత ఉదయం): బస్తీల్లో మౌళిక వసతుల కల్పనకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు మైలార్ దేవులపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని సాయిబాబానగర్, బాబుల్ రెడ్డి నగర్, వడ్డెర బస్తీలలో అధికారుల బృందం, బస్తీ వాసులతో కలిసి విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను తోకల శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ పైప్ లైన్ పనులు, మంచినీటి సమస్య, బస్తీలో వీధీ దీపాలు సరిగ్గా వెలగని కారణంగా తాము ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ, వెంటనే సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారును ఆయన ఆదేశించారు. ఓపికతో సమస్యలను తెలుసుకున్న తోకల శ్రీనివాస్ రెడ్డి సాధ్యమైనంత వరకు అన్ని సమస్యలను పరిష్కరిస్తానని పేర్కొన్నారు. డివిజన్‌లో మౌలిక వసుతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. డివిజన్ పరిధిలో సమస్యలను గుర్తించి పరిష్కరిస్తామన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు,వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, వాటర్ వర్క్స్ డీజీఎం ఖాదర్,సూపర్వైజర్ లోక్ నాథ్,బిజెపి నాయకులు సంతు గౌడ్,మధుసూధన్ రెడ్డి,మధు,ఎన్ను శంకర్,రమేష్ రెడ్డి,గోపాల్ నాయక్,తలారి చిన్న,పాండు యాదవ్,బస్తీ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## భోజన ప్రియులతో కలకళలాడుతున్న తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్


మహిళా శక్తి క్యాంటీన్ లో ఆహార పదార్థాలను కొనుగోలు చేస్తున్న ఉద్యోగులు, సందర్శకులు


సచివాలయంలోని మహిళా శక్తి క్యాంటీన్ లో...


మహిళా శక్తి క్యాంటీన్


రాజేంద్రనగర్ / బుద్వేల్, జూన్25(ప్రభాత ఉదయం): డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌లు భోజన ప్రియులతో సందడిగా మారాయి. సచివాలయంలోని గ్రౌండ్ ఫ్లోర్, మూడవ అంతస్తులో మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేశారు. గ్రౌండ్ ఫ్లోర్ లో ఏర్పాటుచేసిన మహిళా శక్తి క్యాంటీన్ ను మేడ్చల్ జిల్లాకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. శాఖాహార భోజనం పుదీనా రైస్, కర్డ్ రైస్, దాల్ రైస్ లు అందుబాటులో ఉన్నాయి. మహిళలు తమ ఇండ్లలో తయారుచేసిన సకినాలు, మురుకులు, నువ్వుల లడ్డూలు, పల్లీ లడ్డూలు, చూడువా, బూంది లడ్డూ లకు ఎంతో డిమాండ్ లభిస్తుంది. సరసమైన ధరలకు , నాణ్యమైన అ హారపదార్థాలను మహిళా శక్తి క్యాంటీన్లలో విక్రయాలు చేస్తున్నారు.



డాక్టర్ బీ ఆర్ అంబెద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్

# అమ్మో అత్యవసర వైద్య సేవలు అందించలేం

**వరుస ఘటనలతో**
**చేతులెత్తేస్తున్న ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యం**
**జిల్లా కేంద్రంలో రాత్రివేళలో**
**అత్యవసర సేవలు నిలిపివేస్తారా??**
**ప్రాణాలు పోతే సెటిల్‌మెంట్‌లు లేకపోతే దాడులా??**




గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 25(ప్రభాత ఉదయం)ఒక్క పక్క రాష్ట్ర ప్రభుత్వం వైద్యరంగానికి పెద్దపీట వేస్తున్నది. ప్రభుత్వా ఆసుపత్రులలో అన్ని వసతులతో నిరుపేదలకు మెరుగైన వైద్యమందించి భరోసానిస్తున్నది. ఉమ్మడి రాష్ట్రంలో సర్కారు వైద్యం ప్రజలకు అందని ద్రాక్షగానే ఉండేది. స్వరాష్ట్రంలో ప్రజలకు కార్పోరేట్ స్థాయిలో వైద్యం అందించాలని ప్రభుత్వాలు ప్రభుత్వ ఆసుపత్రులలో అనేక వసతులు కల్పించి, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తోంది. ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందడం లేదంటూ చాల మంది ప్రైవేటు ఆసుపత్రుల వైపు మొగ్గు చూపుతున్నారు. గతంలో జోగులాంబ గద్వాల జిల్లా వాసులకు చిన్నపాటి ఆరోగ్య సమస్యలు వచ్చినా హైదరాబాద్, కర్నూల్ లాంటి ప్రాంతాలకు వెళ్లి వైద్యం పొందేవారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు ప్రతి నెలా పరీక్షల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుండేది. వైద్యం, ప్రయాణం కోసం వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వచ్చేది. స్వరాష్ట్రంలో జోగులాంబ గద్వాల జిల్లా ఏర్పడిన తర్వాత ఇప్పుడిప్పుడే జిల్లా విద్యా, వైద్యం రంగాలలో అభివృద్ధి చెందుతోంది. జిల్లా కేంద్రంలో అన్ని రకాల వసతులతో ఆధునిక వసతులతో నూతన ప్రైవేటు ఆసుపత్రులను నెలకొల్పి, అందుకనుగుణంగా స్పెషలిస్టు డాక్టర్లను అందుబాటులోకి తీసుకవచ్చి వైద్యం చేస్తున్నారు. ఏ అర్ధరాత్రి వైద్యం అందించాలన్నా డాక్టర్లు అందుబాటులో ఉండి, సాధ్యమైనంత వరకు ఇక్కడే వైద్యం అందిస్తున్నారు. క్రిటికల్ కేసులు మాత్రం హైదరబాద్, కర్నూల్ ఆసుపత్రికి రెఫర్ చేస్తున్నారు. ఇప్పుడిప్పుడే వైద్య రంగంలో ముందుకుపోతున్న జిల్లాలో ప్రైవేటు ఆసుపత్రులపై దాడులు చేస్తుండటంతో ఆసుపత్రుల నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కాని గత కొన్ని నెలలుగా ప్రైవేటు ఆసుపత్రులలో వైద్యుల నిర్లక్ష్యంతో ప్రాణాలు పోతున్నాయంటూ బాధితులు ఆరోపణలు చేస్తూ దాడులకు దిగుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. వైద్యుల నిర్లక్ష్యం ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాని దాడులు దిగడం సమంజషం మా? దాడులతో పాటు నష్టపరిహారం చెల్లించాలని భీష్మించుకొని ఆందోళన చేస్తున్నారు. జిల్లా కేంద్రంలో వరుస సంఘటనలతో ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యం అత్యవసర చికిత్సలు నిలిపివేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ దాడులు ఇలాగే కొనసాగితే భవిష్యత్త్ లో అత్యవసర చికిత్స సేవలు బంద్ చేయడంతో పాటు ఎమెర్జెన్సీ కేసులు హైదరాబాద్, కర్నూల్ అసుపత్రులకు తరలివెళ్లే అవకాశాలున్నాయి

## ప్రాణం పోతే.. పైసలతో సెటిల్‌మెంట్..??

జిల్లా కేంద్రంలో గత కొన్ని నెలల వ్యవధిలో మూడు, నాలుగు ఘటనలు చోటు చేసుకున్నాయి. జిల్లా కేంద్రంలో ఒక ప్రైవేటు దవాఖానలో కాన్పు కోసం వచ్చిన గర్భిణికి వైద్యులు ఇంజెక్షన్ లు ఇవ్వడంతో కడుపులోనే చిన్నారి మృతి చెందినట్లు బాధితులు ఆరోపించారు. ఆసుపత్రి వద్ద అందోళనకు దిగడంతో నిర్వాహకులు సెటిల్ మెంట్ చేసి ఎంతో కొంత డబ్బు ఇచ్చినట్లు సమాచారం. అదే విధంగా కుర్వపల్లికి చెందిన ఓ గర్భిణి గద్వాలలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో కాన్పు కోసం వస్తే వైద్యుల నిర్లక్ష్యంతోనే బాలింత మృతి చెందిందిని ఆరోపిస్తూ అసుపత్రి వద్ద బాధితులు ఆందోళనకు దిగడంతో రూ. 8లక్షల వరకు పరిహారం చెల్లించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బిసి కాలనీ కి చెందిన ఓ గర్భిణి ఆరు రోజుల క్రితం పురిటినొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు స్థానిక ఓ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు సిజేరియర్ ద్వారా ఆమెకు ప్రసవం చేశారు. ఈక్రమంలో బాలింత పరిస్థితి విషమంగా మారడంతో మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూ లులోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లాలని కుటుం బ సభ్యులకు సూచించారు. అక్కడ ఆమెకు రెండు రోజులపాటు వైద్యం అందించినప్పటికీ.. ఆరోగ్య పరిస్థితి విషమంగానే ఉండటంతో శుక్రవారం హైదరాబాద్కు తరలించారు. అక్కడ చికిత్స పొం దుతూ సోమవారం మృతిచెందింది. దీంతో కుటుం బ సభ్యులు బాలింత మృతదేహంతో స్థానిక ఆస్పత్రికి చేరుకొని ఆందోళన చేపట్టారు. వైద్యుల నిర్లక్ష్యంతోనే మృతిచెందిందని ఆరోపిస్తు. బాధిత కుటుంబ సభ్యులు, వైద్యుల మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం చోటుచేసుకుంది. పోలీసులు ఆస్పత్రి వద్దకు చేరుకొని శాంతింప జేసిన పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో సుమారు రూ.,27 లక్షల మేరకు డబ్బులు ఇచ్చి సెటిల్‌మెంట్ చేసుకున్నారని ఆరోపణలు వచ్చాయి.

మరికొన్ని దవాఖానల్లో బయటికి రాని సం ఘటనలు చాలా ఉన్నాయి. దాడులు జరుగుతున్న సమయంలో ప్రైవేటు యాజమాన్యాలు, దవాఖానలు రోగి ప్రాణాలకు ఖరీదు కడుతున్నాయి. డబ్బులు ఇచ్చి సెటిల్‌మెంట్ చేసుకుంటున్నారు. జిల్లాలో ఇలాంటి ఘటనలు చాల ఆసుపత్రులలో చోటు చేసుకుంటున్నాయి. ఇంత జరుగుతున్నా జిల్లా స్థాయి అధికారులెవరూ చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.



# సీసీ రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు**

కూకట్‌పల్లి, జూన్ 25 (ప్రభాత ఉదయం) నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు కాంట్రాక్టర్లకు సూచించారు. కూకట్ పల్లి నియోజకవర్గం, బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని టి.అంజయ్య నగర్ లో మంగళవారం నూతనంగా ప్రారంభించిన సిసి రోడ్ పనులను మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాల దృష్యా అభివృద్ధి నిర్మాణం పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించి, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఖాజా పాషా, ఫయాజ్, ఖలీల్ పాషా, మహబూబ్, భాస్కర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష లీకేజీపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలి

**ఎన్ఎస్‌యుఐ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్**




కూకట్‌పల్లి, జూన్ 25 (ప్రభాత ఉదయం) నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై గత 15 రోజులు గా విద్యార్థులు న్యాయం కోసం పోరాటం చేస్తున్నారు. తెలంగాణలో 70 వేలకు పైగా విద్యార్థులు నీట్ పరీక్ష రాశిరని, నీట్ ఎగ్జామ్ కు ఒక్కరోజు ముందే పేపర్ లీక్ అయినట్లు తెలుస్తోంది. తెలంగాణలో ఉన్న వివిధ యువజన విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలని గత కొద్దిరోజులుగా పోరాటాలు చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే స్టూడెంట్ మార్చ్, గాంధీభవన్ నుండి ర్యాలీ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇంటి ముట్టడి, యూనివర్సిటీల ముందు నిరసన కార్యక్రమాలు, సిగ్నేచర్ క్యాంపైన్, మీడియా సమావేశాల్లో పలు కార్యక్రమాల ద్వారా నీట్ విద్యార్థుల పక్షాన నిలిచారన్నారు. రేపటి రోజు పేపర్ కొన్న వారు దేశానికి డాక్టర్లుగా వస్తారని అది ఎంతో ప్రమాదరమన్నారు. అందుకు దీనిపై ప్రతి ఒక్కరు పోరాడాల్సిన బాధ్యత ఉంటుందని చెప్పారు. ఎన్ ఎస్ యు ఐ జాతీయ అధ్యక్షుడు వరుణ్ చౌదరి, ఇన్చార్జ్ కన్హయ్య కుమార్, ఎలాంటి పిలుపునిచ్చినా నీట్ విద్యార్థుల పక్షాన పోరాటం చేయడానికి మేము సిద్ధంగా ఉంటామని తెలిపారు. నీట్ పేపర్ లీకేజీపై కేంద్ర ప్రభుత్వం, ఎన్ టి ఏ తీరుకు నిరసనగా పార్లమెంట్ ముట్టడికి జాతీయ నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్, రాష్ట్ర అధ్యక్షుడు బల్మూర్ వెంకట్, రాష్ట్ర ఇన్చార్జ్ మహమ్మద్ ఫాహాద్, నేషనల్ జనరల్ సెక్రెటరీ అనులేఖ మరియు కమిటీ సభ్యులు,జిల్లా అధ్యక్షులు ముఖ్య నాయకులు నాయకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల అక్రెడిటేషన్‌ల కాలపరిమితి పెంపు



జిల్లా ప్రతినిధి, జూన్ 25(ఉదయం): జిల్లాలోని అక్రిడేటెడ్ జర్నలిస్టుల కార్డుల గడువు ఈనెల 30వ తేదీ నాటికి ముగియ నున్నందున తాజాగా సెప్టెంబర్ 30 వరకు మూడు నెలల పాటు జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డుల కాలపరిమితిని పొడిగిస్తూ తెలంగాణ సమాచార, పౌర సంబంధాల శాఖ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు. అక్రిడిటేషన్ కార్డు హెూల్డర్లు తమ కార్డు వ్యాలిడిటీని పొడిగించే విధంగా జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయాన్ని నేటి నుండి సంప్రదించలన్నారు. దీనితో పాటు రాయితీ బస్సు పాసుల గడువు కూడా ముగియనున్నందున, అక్రిడేటెడ్ జర్నలిస్టుల రాయితీ బస్ పాసుల దరఖాస్తు స్వీకరణ ప్రక్రియ నేటి నుంచి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కానున్నదని, బస్ పాసుల కాలపరిమితి పొడిగింపు గతంలో మాదిరిగానే https://tgsrtcpass.com/journalist.do?categoryRFresh లింక్‌పై క్లిక్ చేసి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తుల్లో జర్నలిస్టుల వ్యక్తిగత వివరాలను నమోదు చేయడంతో పాటు ఫొటో, అక్రిడిటేషన్ కార్డులను విధిగా అప్‌లోడ్ చేయాలి. బస్ పాస్ కలెక్షన్ సెంటర్‌నూ ఎంపికచేసుకోవాలి. ఈ దరఖాస్తులను సమాచార, పౌరసంబంధాల శాఖ ఆన్ లైన్ లో ధృవీకరించిన తర్వాత జర్నలిస్టులకు బస్ పాస్‌లను టీజీఎస్ఆర్టీసీ కి ఫార్వర్డ్ చేస్తుందని కలెక్టర్ తెలిపారు.

# విద్యార్థులకు సైకిళ్ళు అందజేసిన ఎమ్మెల్యే జీఎంఆర్

దేవరకద్ర,జూన్25(ప్రభాత ఉదయం) విద్యాభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు జిఎంఆర్ అన్నారు. మంగళవారం నియోజకవర్గం చిన్న చింతకుంట మండలం దామగ్నపూర్ గ్రామానికి చెందిన విద్యార్థిని, విద్యార్థులు వడ్డేమాన్ హైస్కూల్ కు కాలినడకన వెళ్తున్న నేపథ్యంలో ఉచితంగా విద్యార్థిని, విద్యార్థులకు కోజెంట్ కంపెనీ సహకారంతో సైకిల్ లు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ... ప్రభుత్వం విద్య అభివృద్ధి కి ప్రత్యేక చొరవ తీసుకుంటుందన్నారు.




విద్యార్థులకు సైకిల్ అందజేస్తూ సైకిల్ తొక్కిన ఎమ్మెల్యే జిఎంఆర్



మృతి చెందిన హెూంగార్డ్ కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న సభ్యులు ఇన్సస్పెక్టర్

# అనారోగ్యంతో మృతి చెందిన హెూమ్ గార్డు అధికారి కుటుంబానికి తోటి సిబ్బంది చేయూత

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 25(ప్రభాత ఉదయం): ఈ సంవత్సరం మార్చి నెలలో అనారోగ్యంతో మృతి చెందిన హెూమ్ గార్డు అధికారి యు.చంద్ర శేఖర్ కుటుంబానికి జోగులాంబ గద్వాల్ జిల్లాకు చెందిన తోటి హెూమ్ గార్డు అధికారులు తమ వంతు సహాయంగా 55 వేల ఆర్థిక సహాయం ను జిల్లా ఎస్పీ తోట శ్రీనివాస రావు చేతులమీదుగా కుటుంబ సభ్యులకు అందజేత గద్వాల్: సుమారు 12 సంవత్సరాలుగా తమతో ఉంటూ వివిధ పోలీస్ స్టేషన్ లలో, పోలీసు సాయుధ దళ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ ఉన్నతాధికారుల మన్ననలు పొందుతూ విధి వక్రీకరించడం వల్ల అనారోగ్యం తో మృతి చెందిన హెూమ్ గార్డు అధికారి యు.చంద్ర శేఖర్ కుటుంబానికి తమ తోటి బ్యాచ్ పోలీస్ హెూమ్ గార్డు అధికారులు అండగా నిలిచారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న వ్యక్తి మృతి చెందడంతో వారి కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవాలనే ఉద్దేశం తో జిల్లా కు చెందిన తోటి హెూమ్ గార్డు అధికారులు అందరూ కలిసి 55,000/- రూపాయలు జమ చేసి అట్టి నగదును బుధవారం జిల్లా ఎస్పీ తోట శ్రీనివాస రావు చేతుల మీదుగా భార్య జ్యోతికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... మృతి చెందిన హెూం గార్డు కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,వారి కుటుంబానికి తోటి బ్యాచ్ పోలీస్ సిబ్బంది ఆర్థికంగా అండగా నిలవడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ వెంకటేష్, హెూమ్ గార్డు సిబ్బంది రామకృష్ణ,రాజశేఖర్, కృష్ణ , చంద్రశేఖర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



రైస్ మిల్లును తనిఖీ చేస్తున్న కలెక్టర్

# మిల్లర్లు ఎఫ్.సీ.ఐ కి ఇవ్వాల్సిన సీ.ఎం.ఆర్ ధాన్యాన్ని అప్పగించే ప్రక్రియ వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 25(ప్రభాత ఉదయం) రైస్ మిల్లర్లు ఎఫ్.సీ.ఐ కి ఇవ్వాల్సిన సీ.ఎం.ఆర్ ధాన్యాన్ని అప్పగించే ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం వనపర్తి శివారులోని రాఘవేంద్ర ఇండస్ట్రీస్, చిట్యాల గోడౌన్, పెద్దమందడి మండలం వీరాయ పల్లిలో ఉన్న మల్లిఖార్జున ఇండస్ట్రీస్ రైస్ మిల్లులను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. మిల్లులలో రికార్డులను తనిఖీ చేశారు. రోజుకు మిల్లింగ్ సామర్థ్యం ఎంత? ఎంతమేర ధాన్యాన్ని మిల్లింగ్ చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిట్యాల గోడౌన్ లో ఎస్.పీ.ఆర్ స్టాక్స్ తనిఖీ చేశారు. ధాన్యం నిల్వలను పరిశీలించారు. రాఘవేంద్ర ఇండస్ట్రీస్ రైస్ మిల్ ఖరీఫ్ 2023-24 సీజన్ కి గాను గత మార్చి నుంచి నేటికీ 12 ఏసీకేలు మాత్రమే డెలివరీ చేసిందని, మిగతా 43 ఏసీకేల ధాన్యాన్ని త్వరగా అప్పగించాలని ఆదేశించారు. అదేవిధంగా మిల్లింగ్ విషయంలో మిల్లర్లకు ఉన్న ఇబ్బందులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మల్లిఖార్జున ఇండస్ట్రీస్ 2022-23 ఖరీఫ్ సీజన్ లో కేవలం 11ఏసీకే ల ధాన్యం మాత్రమే అప్పగించారని, మిగతా ధాన్యం త్వరగా అప్పగించాలని అన్నారు. లేని పక్షంలో రెవెన్యూ రికవరి చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పౌర సరఫరాల కార్పొరేషన్ మేనేజర్ షేక్ ఇర్ఫాన్, డిటీ నంద కిషోర్, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.




అడ్డాకుల రైతు వేదిక వద్ద షాది ముబా రక్ , కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జిఎం ఆర్

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే జిఎంఆర్

దేవరకద్ర,జూన్25(ప్రభాత ఉదయం) రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని దేవర కథలు నియోజకవర్గం శాసనసభ్యులు గవినోళ్ల మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం నియోజకవర్గం అడ్డాకుల మండల కేంద్రం రైతు వేదికలో వర్షకాలం సీజన్ నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న రైతుభరోసా పథకంపై అభిప్రాయాలను తెలుసుకునేందుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో నియోజకవర్గ రైతులు, వ్యవసాయ అధికారులతో కలసి పాల్గొని ఎమ్మెల్యే జిఎంఆర్ తమ అభిప్రాయం తెలియజేశారు. అనంతరం అడ్డాకుల మండలం కు సంబంధించిన పలువురికి రైతు బీమా, కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్ లను అందజేశారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో వర్నే - అడ్డాకుల రహదారి బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి భూసేకరణ పై రైతులతో ఎమ్మెల్యే జియంఆర్ చర్చించారు. అభివృద్ధికి ప్రజలు సహకరించాలన్నారు.





# యువ మోర్చా నాయకులపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేసిన జిల్లా అధికార ప్రతినిధి జీడిమడ్ల హరిప్రసాద్**

కూకట్‌పల్లి, జూన్ 25 (ప్రభాత ఉదయం) తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిరుద్యోగ యువత పక్షాన శాంతి యుత ధర్నా నిర్వహిస్తున్న యువ మోర్చ నాయకులు, కార్యకర్తలపై బౌతికదాడులకు పాల్పడ్డ పోలీసు అధికారులపై తెలంగాణ మానవ హక్కుల కమీషన్ కు ఫిర్యాదు చేసి దాడికి పాల్పడిన పోలీసుల అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చ జిల్లా అధికార ప్రతినిధి జీడిమడ్ల హరిప్రసాద్, రాష్ట్ర యువ మోర్చ అధ్యక్షులు సెవెల్ల మహేంద్ర, ఉపాధ్యక్షులు నామిని మహేష్, కార్యదర్శి అరవింద్, మరియు రాష్ట్ర యువమోర్చ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో చిరుతపులి మరోసారి కలకలం



శంషాబాద్,జూన్ 25(ప్రభాత ఉదయం) శంషాబాద్‌లో చిరుతపులి సంచారం మరోసారి కలకలం సృష్టిస్తున్నది. గతంలో విమానాశ్రయం ఆవరణలో ఓ చిరుతపులిని పట్టుకున్న విషయం తెలిసిందే..తాజాగా శంషాబాద్ మండలంలోని ఘాన్సిమియాగూడలో చిరుత కనిపించింది. సోమవారం అర్ధరాత్రి సీసీ టీవీలో రికార్డయిన వీడియలో కనిపించిన దానిని చిరుతగా అటవీ అధికారులు భావిస్తున్నారు.దాన్ని బంధించేందుకు మూడు బోన్లతో పాటు 10 ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కాగా,ఇటీవల అదే జంతువు కుక్కపై దాడి చేసినట్లు స్థానికులు చెబుతున్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.